# GOVERNMENT OF ANDHRA PRADESH

# COMMISSIONER OF SCHOOL EDUCATION

# SAMAGRASHIKSHA - SIEMAT

# SCHOOL LEADERSHIP ACADEMY

# A study on the Challenges and Opportunities to deal high enrolment in High Schools of Visakhapatnam District

# 2023-24


**Name of the Researcher**

**Smt. J. Madhavi, Lecturer**

**D.I.E.T, Bheemunipatnam**

**Co Researcher**

**Sri. S.Trinadha Rao, Lecturer**

**D.I.E.T, Bheemunipatnam**

**Guide**

**Sri L.Sudhakar, Principal(FAC)**

**D.I.E.T, Bheemunipatnam**

# Title: A study on the Challenges and Opportunities to deal high enrolment in High Schools of Visakhapatnam District

## Introduction:

ప్రభుత్వ పాటశాలల ఆధునీకరణకు, నాణ్యమైన విద్యను అందించడానికి ఆంధ్రప్రదేశ్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కోవిడ్ కారణంగా తల్లితండ్రులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు వారి పిల్లలను ప్రభుత్వ పాటశాలల బాట పట్టించాయి.

ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాల పాటశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్య 37.21 లక్షలనుండి 43 .30 లక్షలకు పెరిగింది. ఆంగ్ల మాధ్యమం అమలు ఉచిత పాత్యపుస్తకాలు, JVK కిట్ల పంపిణి, నాడు-నేడు ద్వారా మౌలిక వసతుల కల్పన మొదలైనవి తల్లిదండ్రులను తమ పిల్లల అభివృద్ధి కి ప్రభుత్వ పాటశాలలను ఎంచుకునేలా చేసాయి.

విద్యాశాఖ గణాంకాల ప్రకారం 2014-15 విద్యా సంవత్సరం లో మొత్తం విద్యార్థుల నమోదు 72.33 లక్షలు కాగా, 2021-22 సంవత్సరానికి 69 లక్షలకు చేరింది. వీరిలో ప్రభుత్వ పాటశాలలలో విద్యనభ్యసిస్తున్న వారి సంఖ్య 37.21 లక్షలనుండి 43 .30 లక్షలకు పెరిగింది.

ఇదిలా వుండగా కోవిడ్ 19 కారణంగా విద్యార్థులు రెండు సంవత్సరాలు పాటశాలలకు దూరంగా ఉండడం, ప్రత్యక్ష బోధనా జరగక పోవడం వలన అభ్యాసన లోపాలు తలెత్తాయి. విద్యార్థులలో సెల్ఫోన్ కు అలవాటుపడి అది ఒక వ్యసనంగా మారింది. సోషల్ మీడియా ప్రభావం చేత వారి ప్రవర్తనలో విపరీతమైన మార్పులు చోటుచేసుకున్నాయి.

విద్యార్థుల సంఖ్య పెరగడం వలన ప్రభుత్వ పాటశాలల్లో ముఖ్యంగా ఉన్నత పాటశాలల్లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. వసతుల లభ్యత, సమతుల్యత,విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణ మొదలైనవి అధిక నమోదు కారణంగా ఎలా ప్రభావితమవుతున్నాయో తెలుసుకోవడం, అదేవిధంగా విద్యార్థుల సంఖ్యలో పెరుగుదల ఎలాంటి అవకాశాలను అందిస్తుందో తెలుసుకోవడం ఆవశ్యకం.

## <u>Review of Related Literature</u>:

I) J. Regi Manimangala(2012), " Impact of public interventions on child school enrollment rates in India, International Journal of Planning & Administration

Public programme variables such as textbooks and uniforms freely distributed to primary school boys exert a positive and significant influence on the enrollment rates of children aged 5 to 9 years completed educational levels of adult male and females sum to be much important in improving children's participation in schooling.

II) Dr. George M. Muthaa (2015), "Impact of Enrollment on Quality of Learning in Primary schools in Imenti Central District, Kenya, Journal of Education and Practice.

The study established that high enrollment trends in primary schools led to overworking the staff members, inadequate teaching and learning facilities, poor sanitation facilities and inadequate classroom. The increased enrollment impacted to a great extent on quality of learning in public primary schools. Based on these findings of the study, it is recommended that the government puts measures in place to avail facilities that match pupils' enrollment.

## <u>Objectives</u>:

1. ప్రభుత్వ పథకాలు పాటశాల ఎన్రోల్మెంట్ పెరగడానికి ఏ విధంగా దోహదపడ్డాయో తెలుసుకోవడం
2. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడం వలన ఎదురయ్యే సవాళ్ళను గురించి తెలుసుకోవడం

3. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాటశాలల్లో ఉండే అవకాశాలను తెలుసుకోవడం
4. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాటశాలల్లో ఎదురయ్యే సవాళ్ళని అధిగామించడానికి అవసరమయ్యే సూచనలు చేయడం
5. అవకాశాలను వినియోగించు కొనేందుకు తగిన సూచనలు చేయడం

Hypothesis:

1. పాటశాలల్లో మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడానికి, గుణాత్మక విద్యను అందించడానికి ప్రభుత్వం చేపట్టిన పథకాలవలన పాటశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగింది
2. విద్యార్థుల అధిక నమోదుకు అనుగుణంగా సౌకర్యాలు మెరుగుపడ్డాయి
3. విద్యార్థుల సంఖ్య అధికం కావటం వలన వారి క్రమశిక్షణ పరంగా సవాళ్ళు ఎదురౌతున్నాయి
4. విద్యార్థులు అధికంగా ఉండడం వలన ఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ చూపలేకపోతున్నారు
5. విద్యార్థులు పెరగడం వలన co-curricular activities చేయించడానికి, పోటిలకు పంపడానికి అవకాశాలు ఎక్కువుంటాయి

Data Collection:

విశాఖపట్నం జిల్లా లోని అధిక విద్యార్థుల నమోదు కలిగిన ప్రభుత్వ, జిల్లాపరిషత్ మరియు మున్సిపల్ పాటశాలను మూడింటిని ఈ చర్యాత్మక పరిశోధన (Action Research) కొరకు ఎన్నుకోవడం జరిగింది. వీటిలో గ్రామీణ ప్రాంతం లోని ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల, అదే విధంగా పట్టణ ప్రాంతం లో క్వీన్ మేరీ ప్రభుత్వ ఉన్నత పాటశాల మరియు మధురానగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాటశాలలను ఎంపిక చేయటం జరిగింది. ప్రతి పాటశాల నుండి 15 మంది ఉపాధ్యాయులను purposive sampling పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది.

ఈ క్రింది అంశాలను పరిగణన తీసుకుంటూ ఒక opinionaire తయారు చేయడం జరిగింది.

1. పాటశాల మౌలిక వసతులు
2. ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థుల నమోదు
3. విద్యార్థుల హాజరు
4. గుణాత్మక బోధనాభ్యసన
5. విద్యార్థుల క్రమశిక్షణ
6. తల్లితండ్రుల భాగస్వామ్యం
7. రికార్డుల నిర్వహణ
8. అవకాశాలు మొ॥

SA – పూర్తిగా ఏకీభవిస్తున్నాను, A – ఏకీభవిస్తున్నాను, N – తటస్థం , D - విభేదిస్తున్నాను, SD – పూర్తిగా విభేదిస్తున్నాను అనే 5 పాయింట్ స్కేల్ నుపయోగించి పైన పేర్కొన్న అంశాలను పొందుపరుస్తూ 55 స్టేట్మెంట్స్ తో opinionnaire ను రూపొందించడమయినది.

| క్రమ సంఖ్య | అంశం | స్టేట్మెంట్ల సంఖ్య |
|---|---|---|
| 1 | మౌలిక వసతులు | 10 |
| 2 | ఉపాధ్యాయ నియామకాలు మరియు విద్యార్థుల నమోదు | 10 |
| 3 | విద్యార్థుల హాజరు | 6 |
| 4 | గుణాత్మక బోధనాభ్యసనం | 10 |
| 5 | విద్యార్థుల క్రమశిక్షణ | 11 |
| 6 | రికార్డుల నిర్వహణ | 4 |
| 7 | తల్లితండ్రుల భాగస్వామ్యం | 2 |
| 8 | అవకాశాలు | 2 |
| | మొత్తం | 55 |

ఎంపిక చేయబడిన పాటశాలల ఉపాధ్యాయులను వ్యక్తిగతంగా కలిసి వారినుండి opinionnaire నుపయోగించి అభిప్రాయాలు సేకరించడమైనది. ఆయా పాటశాలల ప్రధానోపాధ్యాయులను వ్యక్తిగతంగా కలిసి పాటశాల రోలు వివరాలు, మౌలిక వసతుల వివరాలు సేకరించడం జరిగింది మరియు వారిని ఇంటర్వ్యూ చేయడం ద్వారా విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం అమలు, విద్యార్థుల క్రమశిక్షణ మొదలగు విషయాలకు సంభందించి సమాచారాన్ని సేకరించడం జరిగింది. పాటశాల సందర్శన సమయంలో కొంతమంది విద్యార్థుల

తల్లిదండ్రులను కూడా ప్రశ్నించి వారి పిల్లల హాజరు, పేరెంట్స్ కమిటీ సమావేశాల గూర్చి కొంత సమాచారాన్ని సేకరించడం జరిగింది.

Data Analysis:

ఎంపిక చేయబడిన పాటశాలలు :

1. జిల్లాపరిషత్ ఉన్నత పాటశాల, ఆనందపురం, ఆనందపురం మండలం, విశాఖ జిల్లా
2. ప్రభుత్వ క్వీన్ మేరీ బాలికోన్నత పాటశాల, విశాఖపట్నం
3. GVMC ఉన్నత పాటశాల, మధురానగర్, విశాఖపట్నం.

ఎంపిక చేయబడిన ఉపాధ్యాయుల సంఖ్య :

| Name of the School | Number of Teachers | | |
|---|---|---|---|
| | Male | Female | Total |
| జిల్లాపరిషత్ ఉన్నత పాటశాల, ఆనందపురం ఆనందపురం మండలం, విశాఖ జిల్లా | 07 | 08 | 15 |
| ప్రభుత్వ క్వీన్ మేరీ బాలికోన్నత పాటశాల, విశాఖపట్నం | 08 | 09 | 17 |
| GVMC ఉన్నత పాటశాల, మధురానగర్, విశాఖపట్నం | 06 | 07 | 13 |
| మొత్తం | 21 | 24 | 45 |

పాటశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల వివరాలు

| Name of the School | Academic year | Number of Pupils | | | Number of Teachers | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Boys | Girls | Total | Male | Female | Total |
| జిల్లాపరిషత్ ఉన్నత పాటశాల, ఆనందపురం | 2021-22 | 578 | 470 | 1048 | 17 | 17 | 34 |
| | 2022-23 | 556 | 453 | 1009 | 16 | 17 | 33 |
| | 2023-24 | 507 | 419 | 926 | 18 | 19 | 37 |
| ప్రభుత్వ క్వీన్ మేరీ బాలికోన్నత పాటశాల | 2021-22 | 0 | 935 | 935 | 9 | 31 | 40 |
| | 2022-23 | 0 | 1031 | 1031 | 9 | 31 | 40 |
| | 2023-24 | 0 | 1047 | 1047 | 13 | 29 | 42 |
| GVMC ఉన్నత పాటశాల, మధురానగర్ | 2021-22 | 343 | 373 | 716 | 10 | 16 | 26 |
| | 2022-23 | 312 | 378 | 690 | 10 | 16 | 26 |
| | 2023-24 | 328 | 381 | 709 | 11 | 16 | 27 |

ఉపాధ్యాయుల వెల్లడించిన అభిప్రాయాలను ఈ క్రింది విధంగా విశ్లేషించడం జరిగింది.

| స్టేట్మెంట్ సంఖ్య | అంశం | ప్రతిస్పందనల శాతం (సుమారుగా) | | | | |
|---|---|---|---|---|---|---|
| | | SA | A | N | D | SD |
| 1 | మౌలిక వసతులు | 60 | 30 | 0 | 10 | 0 |
| 2 | | 0 | 18 | 0 | 20 | 62 |
| 3 | | 20 | 20 | 0 | 10 | 40 |
| 4 | | 80 | 10 | 0 | 10 | 0 |
| 5 | | 0 | 10 | 0 | 15 | 75 |
| 6 | | 72 | 12 | 0 | 1 | 4 |
| 7 | | 10 | 82 | 0 | 8 | 0 |
| 8 | | 4 | 4 | 0 | 72 | 10 |
| 9 | | 9 | 78 | 0 | 5 | 8 |
| 10 | | 11 | 60 | 12 | 5 | 6 |
| 11 | ఉపాధ్యాయ నియామకాలు మరియు విద్యార్థుల నమోదు | 20 | 80 | 0 | 0 | 0 |
| 12 | | 0 | 0 | 0 | 80 | 20 |
| 13 | | 15 | 29 | 12 | 22 | 22 |
| 14 | | 23 | 65 | 0 | 5 | 7 |
| 15 | | 20 | 45 | 35 | 0 | 0 |
| 16 | | 25 | 70 | 5 | 0 | 0 |
| 17 | | 0 | 10 | 50 | 20 | 20 |
| 18 | | 20 | 80 | 0 | 0 | 0 |
| 19 | | 20 | 60 | 10 | 4 | 6 |
| 20 | | 0 | 5 | 5 | 70 | 20 |
| 21 | విద్యార్థుల హాజరు | 5 | 15 | 15 | 60 | 5 |
| 22 | | 20 | 70 | 5 | 5 | 0 |
| 23 | | 0 | 0 | 0 | 82 | 18 |
| 24 | | 12 | 74 | 5 | 9 | 0 |
| 25 | | 26 | 55 | 2 | 9 | 8 |
| 26 | | 8 | 55 | 12 | 25 | 0 |
| స్టేట్మెంట్ సంఖ్య | అంశం | ప్రతిస్పందనల శాతం(సుమారుగా) | | | | |
| | | SA | A | N | D | SD |
| 27 | | 10 | 40 | 10 | 25 | 15 |
| 28 | | 10 | 60 | 5 | 12 | 13 |
| 29 | | 13 | 15 | 45 | 15 | 12 |
| 30 | | 2 | 12 | 12 | 44 | 30 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 31 | గుణాత్మక బోధనాభ్యసనం | 22 | 72 | 2 | 4 | 0 |
| 32 | | 10 | 80 | 0 | 6 | 4 |
| 33 | | 15 | 64 | 10 | 5 | 6 |
| 34 | | 10 | 60 | 12 | 14 | 4 |
| 35 | | 20 | 40 | 10 | 14 | 16 |
| 36 | | 20 | 0 | 0 | 80 | 0 |
| 37 | విద్యార్థుల క్రమశిక్షణ | 20 | 80 | 0 | 0 | 0 |
| 38 | | 20 | 30 | 0 | 36 | 24 |
| 39 | | 30 | 20 | 0 | 25 | 25 |
| 40 | | 10 | 5 | 15 | 70 | 0 |
| 41 | | 20 | 30 | 14 | 20 | 16 |
| 42 | | 45 | 20 | 20 | 10 | 5 |
| 43 | | 20 | 40 | 10 | 16 | 14 |
| 44 | | 15 | 45 | 15 | 22 | 3 |
| 45 | | 20 | 80 | 0 | 0 | 0 |
| 46 | | 10 | 15 | 12 | 40 | 23 |
| 47 | | 15 | 45 | 10 | 15 | 15 |
| 48 | రికార్డుల నిర్వహణ | 15 | 20 | 15 | 20 | 30 |
| 49 | | 20 | 35 | 10 | 25 | 20 |
| 50 | | 20 | 80 | 0 | 0 | 0 |
| 51 | | 25 | 45 | 12 | 10 | 8 |
| 52 | తల్లితండ్రుల భాగస్వామ్యం | 20 | 60 | 0 | 12 | 8 |
| 53 | | 25 | 70 | 5 | 0 | 0 |
| 54 | అవకాశాలు | 15 | 45 | 20 | 20 | 0 |
| 55 | | 10 | 25 | 30 | 20 | 15 |

**Result:**

ఈ క్రింది అంశాల వారిగా ఉపాధ్యాయుల ప్రతిస్పందనలను విశ్లేషణ చేయడమైనది

1. పాటశాల మౌలిక వసతులు
2. ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థుల నమోదు
3. విద్యార్థుల హాజరు
4. గుణాత్మక బోధనాభ్యసన
5. విద్యార్థుల క్రమశిక్షణ
6. తల్లితండ్రుల భాగస్వామ్యం
7. రికార్డుల నిర్వహణ
8. అవకాశాలు మొ II

పాటశాల మౌలిక వసతులు :

1. నాడు నేడు కార్యక్రమం అమలు చేయడం ద్వారా పాటశాలలో మౌలిక వసతులు మెరుగుపడ్డాయని, విద్యార్థుల సంఖ్యకు సరిపడా టాయిలెట్స్ నిర్మాణం జరగడం వలన విద్యార్ధినుల నమోదు పెరిగిందని అన్ని యాజమాన్య పాటశాలల ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫాన్స్, లైట్స్ వంటివి అన్ని సమకూర్చబడ్డాయని అందరూ అంగీకరించారు.
2. అదనపు తరగతి గదుల నిర్మాణం జరగక పోవడం వాళ్ళ తరగతి గదులు కిక్కిరిసి ఉన్నాయని 50% మంది ఉపాధ్యాయుల అభిప్రాయం. ముఖ్యంగా పట్టణ ప్రాంతం కావడం వలన స్థలాభావ పరిస్థితి కారణంగా అదనపు తరగతి గదుల నిర్మాణం జరగలేదు.
3. లాబరేటరీ మరియు లైబ్రరీ కి ప్రత్యేక గదులు కేటాయించలేకపోతున్నామని ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులు చెప్పడం జరిగింది.
4. సైన్సు మరియు మాథ్స్ లాబరేటరీ లలో కొన్ని పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ అవి విద్యార్థులందరికి వ్యక్తిగతంగా ప్రయోగాలు చేయడానికి సరిపడవనే అభిప్రాయాన్ని ఉపాధ్యాయులు వ్యక్తం చేసారు.
5. లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉన్నప్పటికీ విధ్యార్థుల సంఖ్య అధికంగా ఉండడం వలన, ప్రత్యేకమైన గది లేకపోవడం వలన లైబ్రరీని ఆశించిన స్థాయిలో వుపయోగించలేక పోతున్నారు.
6. ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాటశాలలో ఆట స్థలం అందుబాటులో ఉంది. మునిసిపల్ స్కూల్ లో ఆట స్థలం లేదు.

<u>ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థుల నమోదు</u>:

1. అన్ని యాజమాన్య పాటశాలల్లోను విద్యాహక్కు చట్టంలో నిర్దేశించబడిన నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయుల అందుబాటులో ఉన్నారు. అయినప్పటికీ గదుల కొరత కారణం గా కొన్ని సెక్షన్స్ లో విద్యార్థులు అధికంగా వున్నారని అభిప్రాయం వెలిబుచ్చారు.

2. ప్రభుత్వ, మరియు మున్సిపల్ పాటశాలల్లో విద్యార్థుల ఎన్రోలేమెంట్ గత సంవత్సరం కంటే పెరిగింది. కాని జిల్లాపరిషత్ పాటశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గింది. దీనికి గ్రామీణ ప్రాంతం నుండి దగ్గరలో వున్నా పట్టణ ప్రాంతానికి వలస వెళ్ళడం కారణం కావొచ్చు.
3. గ్రామీణ పాటశాలలో బాలికల సంఖ్య ఎక్కువగాను, పట్టణ ప్రాంతంలో తక్కువగాను ఉన్నట్లు గమనించడమైనది.
4. అమ్మఒడి అమలు, JVK కిట్ల పంపిణీ కారణంగా తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గిందని, తద్వారా విద్యార్థుల నమోదు కొంతవరకు పెరిగిందని, ప్రైవేటు పాటశాలకు వెళ్ళే విద్యార్థుల సంఖ్య తగ్గిందని అధికశాతం ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.
5. ఆయా లను నియమించడం,టాయిలెట్స్ నిర్వహణ, సానిటరీ నాప్కిన్స్ పంపిణీ మొ ll వాటి వలన బాలికల నమోదు పెరిగిందని, డ్రాప్ అవుట్స్ తగ్గాయని ఉపాధ్యాయులందరూ అభిప్రాయపడ్డారు.

<u>విద్యార్థుల హాజరు:</u>

1. విద్యార్థుల హాజరు అన్ని పాటశాలల్లోను 90 % కంటే తక్కువగానే ఉన్నదని అందరు ఉపాధ్యాయులు తెలియజేసారు.
2. విధ్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ విద్యార్థుల హాజరు శాతం లో పెద్దగా మార్పు లేదని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.
3. మధ్యాహ్న భోజనం తీసుకుంటున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, మెనులో మార్పులు వలన విద్యార్థులకు అన్ని పోషకాలు అందుతున్నాయని ఉపాధ్యాయులందరూ అభిప్రాయపడ్డారు.

<u>గుణాత్మక బోధనాభ్యసన ప్రక్రియ:</u>

1. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందువల్ల తరగతి గది లో బోధనాభ్యసనకు కొంత అంతరాయం కలుగుతుందని 50% ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.
2. వెనుకబడిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపే అవకాశం ఉండడం లేదనే అభిప్రాయాన్ని 70 % మంది ఉపాధ్యాయులు

వెలిబుచ్చారు.ప్రత్యేక బోధనకు,రెమిడియల్ టీచింగ్ కు అవకాశం లేదన్నారు.

3. ట్యాబుల పంపిణీ వాళ్ళ విద్యార్థులు ఇంటి వద్ద కూడా పాటాలు నేర్చుకునే అవకాశం ఉంది. కాని విద్యార్థులు వాటిని సక్రమం గా ఉపయోగించటం లేదని అందరు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేసారు. అందరి పై నిఘా ఉంచడం అసాధ్యం గా మారింది. ఈ కారణం చేత ఉపాధ్యాయులపై పనిభారం తగ్గినదీ, లేనిది చెప్పలేకపోయారు .
4. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనోపకరణాలు, ప్రయోగ పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్లనా activities చేయించటం, ప్రయోగాలు నిర్వహించటం వీలుకావడం లేదని అభిప్రాయాన్ని ఉపాధ్యాయులందరూ వెలిబుచ్చారు.
5. విద్యార్థుల సంఖ్య ఎక్కువైనపుడు నిరంతర మూల్యాంకనం చేయడం సాధ్యం కావడం లేదని అన్ని పాటశాల ఉపాధ్యాయులు అంగీకరించారు.
6. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం చేయడానికి ఎక్కువ సమయం పడుతుందనే అభిప్రాయం వెల్లడించారు.
7. విద్యార్థుల సహజ సామర్థ్యాలను గుర్తించి, వారిని ప్రోత్సహించదానికి అవకాశం ఉండడం లేదనే విషయాన్ని అధిక శాతం ఉపాధ్యాయులు అంగీకరించారు.
8. 20 శాతం మంది ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాలుగల పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించలేకపోతున్నమనే అశక్తత వెల్లడించారు.

<u>విద్యార్థుల క్రమశిక్షణ</u> :

1. కోవిడ్ కారణంగా విద్యార్థులు రెండు సంవత్సరాలు పాటశాలలకు దూరంగా ఉండడం వలన అభ్యాసన లోపాలు పెరిగాయి. ఆన్లైన్ క్లాసెస్ కారణంగా ఎక్కువ సమయం స్మార్ట్ ఫోన్స్ తో గడపడం అలవాటుగా మారింది. ఇంకా చెప్పాలంటే ఒక వ్యసనంగా మారిపోయింది. ఈ కారణంగా పిల్లలలో reading, writing skills లేకుండా పోయాయనే అభిప్రాయం ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

2. విద్యార్థులందరూ uniform ధరించి పాటశాలకు వస్తారని 100 శాతం మంది ఏకీభవించారు.
3. పాటశాలకు కు హాజరవడం లో సమయపాలన పాటించడం లేదని 50 శాతం మంది ఉపాధ్యాయులు పేర్కొన్నారు.
4. తల్లితండ్రులకు తెలియకుండా పాటశాలకు గైర్హాజరు అవుతున్న వారు ఉన్నా అటువంటివారి సంఖ్య తక్కువగానే ఉన్నట్లు తెలిసింది.
5. విద్యార్థుల అనుచిత ప్రవర్తన ముఖ్యంగా బాలురి ప్రవర్తన వలన ఒక్కోసారి పాఠ్యాంశ బోధనకు ఆటంకం కలుగుతుందనే విషయాన్ని 30% మంది వ్యక్తం చేసారు.
6. విద్యార్థుల వేషధారణ, భాష లో విపరీతధోరణి కనిపిస్తున్నాయి అనే స్టేట్మెంట్ తో 60 శాతం మంది ఉపాధ్యాయులు ఏకీభవించారు. దీనిపై తల్లిదండ్రుల మరియు సోషల్ మీడియా ప్రభావం భాషపై చాలా ఎక్కువైందని అంగీకరించారు.
7. తరగతి గది లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడం వలన అందరు విద్యార్థులను గమనిచడం, వారి ప్రవర్తనను పరిశీలించడం సాధ్యం కావడం లేదనే అభిప్రాయాన్ని 60% మంది వ్యక్తం చేసారు.
8. విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచేందుకు కొట్టటం, మందలించడం చేసే అధికారం ఉపాధ్యాయులకు లేకపోవడం, విద్యార్థులను అదుపుచేయడం కష్టమవుతుందనే అశక్తతను వెల్లడించారు.
9. స్వల్ప మరియు భోజన విరామ సమయాలలో క్రమశిక్షణా రాహిత్యం గా ప్రవర్తిస్తున్నారని 55 % మంది ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.
10. బెదిరించడం, వేధించడం, ఈవ్ టీజింగ్, అసభ్య పదజాలం తో దూషించడం వంటి సంఘటనలు సర్వసాధారణమయ్యాయని పలువులు ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## తల్లితండ్రుల భాగస్వామ్యం:

1. ప్రభుత్వ పాటశాలల్లో చదివే విద్యార్థులందరూ అల్ప ఆదాయ వర్గాలకు చెందిన వారు కావడం వలన తల్లితండ్రులిద్దరు పనికి

వెళ్ళటం జరుగుతుంది. పిల్లలపై పర్యవేక్షణ కొరవడడం వలన చాలామంది విద్యార్థులు క్రమశిక్షణా రాహిత్యం గా ప్రవర్తిస్తున్నారు.

2. తల్లితండ్రుల సమావేశానికి ఎక్కువమంది హాజరు కాని కారణంగా వారిపిల్లల గురించి చర్చించే అవకాశాలు తక్కువని తెలియచేసారు.
3. పేరెంట్స్ కమిటీ సభ్యులు వారి భాధ్యతలను పూర్తిగా నిర్వర్తిస్తున్నారని, పాటశాల అభివృద్ధికి సహాయ సహకారాలన్దిస్తున్నారని తెలియచేసారు.

<u>రికార్డుల నిర్వహణ</u> :

1. అధిక ఎన్రోల్మెంట్ కారణంగా పరీక్షల నిర్వహణ ఖర్చు పెరిగిందని, అందుకు అవసరమైన నిధులు సకాలంలో విడుదల కావటం లేదనే అభిప్రాయాన్ని 100 శాతం ఉపాధ్యాయులు వెల్లడించారు.
2. TLM గ్రాంట్, పాటశాల నిర్వహణ గ్రాంట్ వంటివి సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల సొంత ఖర్చులు ఎక్కువ పెట్టాల్సి వస్తుందని చెప్పారు.
3. హొంవర్క్ ఇవ్వడం, కరెక్ట్ చెయ్యడం, నోట్స్ కరెక్షన్, పరీక్ష పేపర్స్ దిద్దడం వంటి వాటికి అధిక సమయం పడుతుందని, సకాలంలో పూర్తి చేయలేకపోతున్నామని 70% మంది అంగీకరించారు.
4. విద్యార్థుల ప్రగతి నమోదు, ఆన్లైన్ లో అప్లోడ్ చేయడంలో సమస్యలు ఎదుర్కొంటున్నామని వెల్లడించారు.
5. ఆన్లైన్ అటెండెన్స్, ఇతరత్రా apps ద్వారా పర్యవేక్షణ జరుగుతుండడం వల్ల ఎక్కువమంది విద్యార్థులున్న పాటశాలల ఉపాధ్యాయులు ఎక్కువ సమయం వేచ్చిన్చాల్సివస్తుందని, తద్వారా బోధనాభ్యసన సమయం తగ్గిపోతున్నదని అభిప్రాయపడ్డారు.

## <u>అవకాశాలు</u> :

1. విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగడం వలన , ఆయా పాటశాలకు వసతుల కల్పనలో ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను కల్పిస్తాయి. అవసరమైన నిధులు సమకూరుతాయి.

2. సహా అభ్యసనము, సమవయస్కుల అభ్యసనము(peer learning ), సహకార అభ్యసనం (Colloborative learning ) వంటివి జరగడానికి అవకాశాలు ఎక్కువ
3. విద్యార్థులు ఎక్కువగా ఉండడం వలన సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్, ఆటల పోటీలకు తర్ఫీదు ఇవ్వడానికి ఎక్కువమంది పిల్లలు అందుబాటులో ఉంటారు.
4. పోటీలలో ఎక్కువమంది విజేతలు గా నిలిస్తే మిగిలిన వారికి ప్రోత్సాహం కలుగుతుంది.
5. సమాజసేవా కార్యక్రమాలు నిరవహించే అవకాశం కలుగుతుంది.
6. రెడ్ క్రాస్, స్కౌట్స్ & గైడ్స్ , NCC, NSS వంటి వాటిలో విద్యార్థులను చేర్పించటం ద్వారా వారిలో సేవాభావం, క్రమశిక్షణ మరియు దేశభక్తి పెంపొందింప చేయవచ్చు.

<u>Summary</u>

<u>విద్యార్థుల అదిక నమోదు కారణంగా ఎదురయ్యే సవాళ్లు.</u>

1. నాడు నేడు కార్యక్రమం అమలు చేయడం ద్వారా పాటశాలలో మౌలిక వసతులు మెరుగుపడ్డాయి విద్యార్థుల సంఖ్యకు సరిపడా టాయిలెట్స్ నిర్మాణం జరగడం వలన విద్యార్థినుల నమోదు పెరిగింది. త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫాన్స్, లైట్స్ వంటివి అన్ని సమకూర్చబడ్డాయి.
2. అదనపు తరగతి గదుల నిర్మాణం జరగక పోవడం వాళ్ళ తరగతి గదులు కిక్కిరిసి ఉన్నాయని 50% మంది ఉపాధ్యాయుల అభిప్రాయం. ముఖ్యంగా పట్టణ ప్రాంతం కావడం వలన స్థలాభవ పరిస్థితి కారణంగా అదనపు తరగతి గదుల నిర్మాణం జరగలేదు.
3. లాబరేటరీ మరియు లైబ్రరీ కి ప్రత్యేక గదులు కేటాయించలేకపోతున్నారు .సైన్సు మరియు మాథ్స్ లాబరేటరీ లలో కొన్ని పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ అవి విద్యార్థులందరికి వ్యక్తిగతంగా ప్రయోగాలు చేయడానికి సరిపడవు.

లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉన్నప్పటికీ విధ్యార్థుల సంఖ్య అధికంగా ఉండడం వలన, ప్రత్యేకమైన గది లేకపోవడం వలన లైబ్రరీని ఆశించిన స్థాయిలో వుపయోగించలేక పోతున్నారు.

4. ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాటశాలలో ఆట స్థలం అందుబాటులో ఉంది. మునిసిపల్ స్కూల్ లో ఆట స్థలం లేదు.
5. అన్ని యాజమాన్య పాటశాలల్లోను విద్యాహక్కు చట్టంలో నిర్దేశించబడిన నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయుల అందుబాటులో ఉన్నారు. అయినప్పటికీ గదుల కొరత కారణం గా కొన్ని సెక్షన్స్ లో విద్యార్థులు అధికంగా వున్నారు. ప్రభుత్వ, మరియు మున్సిపల్ పాటశాలల్లో విద్యార్థుల ఎన్రోలేమెంట్ గత సంవత్సరం కంటే పెరిగింది. కాని జిల్లాపరిషత్ పాటశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గింది. దీనికి గ్రామీణ ప్రాంతం నుండి దగ్గరలో వున్నా పట్టణ ప్రాంతానికి వలస వెళ్ళడం కారణం కావొచ్చు. గ్రామీణ పాటశాలలో బాలికల సంఖ్య ఎక్కువగాను, పట్టణ ప్రాంతంలో తక్కువగాను ఉన్నట్లు గమనించడమైనది ఆయా లను నియమించడం,టాయిలెట్స నిర్వహణ, సానిటరీ నాప్కిన్స పంపిణీ మొ ll వాటి వలన బాలికల నమోదు పెరిగిందని, డ్రాప్ అవుట్స తగ్గాయి.
6. విద్యార్థుల హాజరు అన్ని పాటశాలల్లోను 90 % కంటే తక్కువగానే ఉన్నది.విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ విద్యార్థుల హాజరు శాతం లో పెద్దగా మార్పు లేదు
7. మధ్యాహ్న భోజనం తీసుకుంటున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, మెను లో మార్పులు వలన విద్యార్థులకు అన్ని పోషకాలు అందుతున్నాయి
8. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందువల్ల తరగతి గది లో బోధనాభ్యసనకు కొంత అంతరాయం కలుగుతుంది వెనుకబడిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపే అవకాశం ఉండడం లేదు. ప్రత్యేక బోధనకు,రెమిడియల్ టీచింగ్ కు సమయం సరిపోవడం లేదు

9. ట్యాబుల పంపిణి  వాళ్ళ విద్యార్థులు ఇంటి వద్ద కూడా పాటాలు నేర్చుకునే అవకాశం ఉంది. కాని విద్యార్థులు వాటిని సక్రమం గా ఉపయోగించటం లేదని అందరు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేసారు. అందరి పై నిఘా ఉంచడం అసాధ్యం గా మారింది.అనవసరమైన సమాచారాన్ని చూడకుండా విద్యార్థులను కట్టడి చేయడం ఉపాధ్యాయులకు సవాలు గా మారింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనోపకరణాలు, ప్రయోగ పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్లనా activities చేయించటం, ప్రయోగాలు నిర్వహించటం వీలుకావడం లేదు.విద్యార్థుల సంఖ్య ఎక్కువైనపుడు నిరంతర మూల్యాంకనం చేయడం సాధ్యం కావడం లేదు పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం చేయడానికి ఎక్కువ సమయం పడుతుంది .
10. విద్యార్థుల సహజ సామర్థ్యాలను గుర్తించి, వారిని ప్రోత్సహించదానికి అవకాశం ఉండడం లేదు. ప్రత్యేక అవసరాలుగల పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించలేక పోతున్నమనే అశక్తత వెల్లడయింది.
11. కోవిడ్ కారణంగా విద్యార్థులు రెండు సంవత్సరాలు పాటశాలలకు దూరంగా ఉండడం వలన అభ్యాసన లోపాలు పెరిగాయి. ఆన్లైన్ క్లాసెస్ కారణంగా ఎక్కువ సమయం స్మార్ట్ ఫోన్స్ తో గడపడం అలవాటుగా మారింది. ఇంకా చెప్పాలంటే ఒక వ్యసనంగా మారిపోయింది. ఈ కారణంగా పిల్లలలో reading, writing skills లేకుండా పోయాయి
12. విద్యార్థులందరూ uniform ధరించి పాటశాలకు వస్తారని 100 శాతం మంది ఏకీభవించారు.పాటశాలకు కు హాజరవడం లో సమయపాలన పాటించడం లేదని 50 శాతం మంది ఉపాధ్యాయులు పేర్కొన్నారు. తల్లితండ్రులకు తెలియకుండా పాటశాలకు గైర్హాజరు అవుతున్న వారు ఉన్నా అటువంటివారి సంఖ్య తక్కువగానే ఉన్నట్లు తెలిసింది. విద్యార్థుల అనుచిత ప్రవర్తన ముఖ్యంగా బాలురి ప్రవర్తన వలన ఒక్కోసారి పాట్యాంశ బోధనకు ఆటంకం కలుగుతుంది .

13. విద్యార్థుల వేషధారణ, భాష లో విపరీతధోరణి కనిపిస్తున్నాయి అనే స్టేట్మెంట్ తో 60 శాతం మంది ఉపాధ్యాయులు ఏకీభవించారు. దీనిపై తల్లిదండ్రుల మరియు సోషల్ మీడియా ప్రభావం భాషపై చాలా ఎక్కువైంది. తరగతి గది లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడం వలన అందరు విద్యార్థులను గమనిచడం, వారి ప్రవర్తనను పరిశీలించడం సాధ్యం కావడం లేదు .
14. విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచేందుకు కొట్టటం, మందలించడం చేసే అధికారం ఉపాధ్యాయులకు లేకపోవడం, విద్యార్థులను అదుపుచేయడం కష్టమవుతుందనే  అశక్తతను వెల్లడించారు.స్వల్ప మరియు భోజన విరామ సమయాలలో క్రమశిక్షణా రాహిత్యం గా ప్రవర్తిస్తున్నారని 55 % మంది ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. బెదిరించడం, వేధించడం, ఈవ్ టీజింగ్, అసభ్య పదజాలం తో దూషించడం వంటి సంఘటనలు సర్వసాధారణమయ్యాయి.
15. ప్రభుత్వ పాటశాలల్లో చదివే విద్యార్థులందరూ అల్ప ఆదాయ వర్గాలకు చెందిన వారు కావడం వలన తల్లితండ్రులిద్దరు పనికి వెళ్ళటం జరుగుతుంది. పిల్లలపై పర్యవేక్షణ కొరవడడం వలన చాలామంది విద్యార్థులు క్రమశిక్షణా రాహిత్యం గా ప్రవర్తిస్తున్నారు.
16. తల్లితండ్రుల సమావేశానికి ఎక్కువమంది హాజరు కాని కారణంగా వారిపిల్లల గురించి చర్చించే అవకాశాలు తక్కువ.పేరెంట్స్ కమిటీ సభ్యులు వారి బాధ్యతలను పూర్తిగా నిర్వర్తిస్తున్నారని, పాటశాల అభివృద్ధికి సహాయ సహకారాలందిస్తున్నారు.
17. అధిక ఎన్రోల్మెంట్ కారణంగా పరీక్షల నిర్వహణ ఖర్చు పెరిగిందని, అందుకు అవసరమైన నిధులు సకాలంలో రావటం లేదు. TLM గ్రాంట్, పాటశాల నిర్వహణ గ్రాంట్ వంటివి సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల సొంత ఖర్చులు ఎక్కువ పెట్టాల్సి వస్తుంది.
18. హోంవర్క్ ఇవ్వడం, కరెక్ట్ చెయ్యడం, నోట్స్ కరెక్షన్, పరీక్ష పేపర్స్ దిద్దడం వంటి వాటికి అధిక సమయం పడుతుందని, సకాలంలో 70% మంది పూర్తి చేయలేకపోతున్నారు. విద్యార్థుల

ప్రగతి నమోదు, ఆన్లైన్ లో అప్లోడ్ చేయడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు .

19. ఆన్లైన్ అటెండెన్స్, ఇతరత్రా apps ద్వారా పర్యవేక్షణ జరుగుతుండడం వల్ల ఎక్కువమంది విద్యార్థులున్న పాటశాలల ఉపాధ్యాయులు ఎక్కువ సమయం వెచ్చించాల్సివస్తుంది , తద్వారా బోధనాభ్యసన సమయం తగ్గిపోతున్నది.

## అవకాశాలు :

1. విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగడం వలన , ఆయా పాటశాలకు వసతుల కల్పనలో ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను కల్పిస్తాయి. అవసరమైన నిధులు సమకూరుతాయి.
2. సహా అభ్యసనము, సమవయస్కుల అభ్యసనము(peer learning ), సహకార అభ్యసనం (Colloborative learning ) వంటివి జరగడానికి అవకాశాలు ఎక్కువ
3. విద్యార్థులు ఎక్కువగా ఉండడం వలన సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్, ఆటల పోటీలకు తర్ఫీదు ఇవ్వడానికి ఎక్కువమంది పిల్లలు అందుబాటులో ఉంటారు.
4. పోటీలలో ఎక్కువమంది విజేతలు గా నిలిస్తే మిగిలిన వారికి ప్రోత్సాహం కలుగుతుంది.
5. సమాజసేవా కార్యక్రమాలు నిరవహించే అవకాసం కలుగుతుంది.
6. రెడ్ క్రాస్, స్కౌట్స్ & గైడ్స్ , NCC, NSS వంటి వాటిలో విద్యార్థులను చేర్పించటం ద్వారా వారిలో సేవాభావం, క్రమశిక్షణ మరియు దేశభక్తి పెంపొందింప చేయవచ్చు.

## Recommendations:

## సవాళ్ళను ఎదుర్కొనేందుకు కొన్ని సూచనలు:

1. అదనపు తరగతి గదులు నిర్మించడం, లైబ్రరీ, సైన్సు ల్యాబ్, లాంగ్వేజ్ ల్యాబ్ మొదలగు వాటికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలో పటనాశక్తిని పెంచడం, సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ అభివృద్ధి చేయడం చేయవచ్చు.

2. ట్యాబుల ప్రత్యేక నిఘా ఉంచడానికి, వాటి వినియోగం ద్వారా నిర్దేశించ బడిన లక్ష్యాలను సాధించడానికి అవసరమైన సాంకేతికతను సమకూర్చుకోవడం.
3. విద్యార్థుల అనుచిత ప్రవర్తవిద్యార్థులలోన, విపరీత ధోరణి లను కట్టడి చేసేందుకు మోరల్ ఎడ్యుకేషన్ period ను ఖచ్చితంగా అమలు చేయడం.
4. విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించేందుకు ఆటలు, యోగ, సహపాట్య కార్యక్రమాలను నిర్వహించడం
5. స్కూల్ కౌన్సెలర్ను ప్రతి పాటశాలలోను నియమించడం, విద్యార్థులు వారి సామర్థ్యాలను అనుసరించి కెరీర్స్ ఎంచుకునేందుకు మార్గదర్శనం చేయడం
6. విద్యార్థులను పనిష్మెంట్ తో కాకుండా వారి ప్రశంస తో వారిలో మార్పును తీసుకువచ్చేందుకు, వారి ప్రతి చిన్న విజయాన్ని గుర్తించి బహుమతులు ఇవ్వడం
7. విద్యార్థుల సంఖ్యకు అనుగుణగా నిర్వహణ నిధులు సకాలంలో మంజూరుచేయడం
8. 21 వ శతాబ్దపు నైపుణ్యాలైన కమ్యూనికేషన్, క్రియేటివ్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్, కొలబోరేటివ్ అభ్యసనం జరగడానికి ప్రాజెక్టులు నిర్వహించడం,
9. విద్యార్థుల తల్లితండ్రులను, పాటశాల అభివృద్ధి లో భాగస్వామ్యులను చేయడం మొదలైనవి.
10. రెడ్ క్రాస్, స్కౌట్స్ & గైడ్స్ , NCC, NSS వంటి వాటిలో విద్యార్థులను చేర్పించటం ద్వారా వారిలో సేవాభావం, క్రమశిక్షణ మరియు దేశభక్తి పెంపొందింప చేయవచ్చును.

Conclusion:

పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యతో ఎదురవుతున్న సవాళ్ళను అధిగమిస్తూ, అందివస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ ప్రభుత్వ పాటశాలను ప్రైవేటు పాటశాలకు ధీటుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది. అందుబాటులో ఉన్నవనరులను

సక్రమంగా వినియోగించుకుంటూ తల్లిదండ్రులను, సమాజాన్ని పాటశాల అభివృద్ధి లో భాగస్వామ్యులను చేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చి దిద్ది వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా నిలబెట్టడమే మనందరి లక్ష్యం కావాలి.

## Bibliography:


1. Filmer, Deon and Pritchett, Lant.,(1999) : "Educational Enrolment and Attainment in India: Household Wealth, Gender, Village and State Effects ". *Journal of Educational Planning and Admistration*.
2. Durisamy, P., (2001): "Effectiveness of Incentives on School Enrolment and Attainment ", *Journal of Educational Planning and Administration.*
3. J.Regi Manimangala., (2012): "Impact of Public Interventions on Child School Enrolments Rates in India", *International Journal of Planning & Administration.*
4. Dr. George M. Muthaa., (2015): "Impact of Enrolment on Quality of Learning in Primary Schools in Imenti Central District, Kenya", *Journal of Education and Practice, Vol.6.No.27*
5. Ramesh Pandita.,(2015): "Enrolment & Dropout Percentage among Boys & Girls up to Secondary Level in India: A Comparative Study", *International Letters of Social and Humanistic Sciences, Vol.49,SciPress Ltd., Switzerland.*
6. Article in Deccan Chronicle e-paper, 12th February,2024


# Annexure -I
# SCHOOL INFORMATION

Name of the School:

Management: Govt/ZP/Muncipal

Area: Urban/Rural

Enrolment details:

| Year | Boys | Girls | Total |
|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| 2021-22 | | | |
| 2022-23 | | | |
| 2023-24 | | | |

Teachers Particulars:

| Year | No of Teachers | | Total |
|---|---|---|---|
| | Male | Female | |
| 2021-22 | | | |
| 2022-23 | | | |
| 2023-24 | | | |

Infrastructure Facilities:

1. No. of Classrooms Available:
2. Are there any separate rooms for Lab and Library: Yes/No
3. Whether Compound wall is available: Yes/No
4. Whether Play ground available: Yes/No
5. Whether R O Plant available: Yes/No
6. Whether Electricity is available: Yes/No
7. Whether IFPs are available: Yes/No
8. Whether Internet access available: Yes/No
9. Any other details related to infrastructure:

# Annexure – II

# DISTRICT INSTITUTE OF EDUCATION AND TRAINING BHEEMUNIPATNAM

## APPEAL

**Faculty members of D.I.E.T, Bheemunipatnam are conducting a survey on "CHALLENGES AND OPPORTUNITIES TO DEAL HIGH ENROLEMENT IN SCHOOLS OF VISAKHAPATNAM DISTRICT". In this connection we request the Headmasters and teachers of selected High**

**schools having high enrollment to fill the survey form annexed herewith.**

**We hereby assure you that the information collected from you will be kept confidential and it will be used for the purpose of module writing only. We also assure you that this information will not be shared with any officers of state or district.**

**Sincerely Yours,**

**J.Madhavi**
**Lecturer in Psychology**
**&**
**S.Trinadha Rao,**
**Lecturer in EVS**

## Teacher Information

| | |
|---|---|
| **Name of the Teacher:** | |
| **Gender:** | **Male/Female** |
| **Educational Qualifications:** | |
| **Experience:** | **Below 10 years/10 - 20 years/Above 20 years** |
| **Name of the School:** | |
| **Management:** | **Govt/ZP/Municipal** |
| **Area of the school:** | **Urban/Rural** |

**Please read the following Statements and mark your answer by putting ( √) mark in the box against the statement. SA- Strongly Agree, A- Agree, N- Neutral, D- Disagree and SD – Strongly disagree**

| S.No | Statement | SA | A | N | D | SD |
|---|---|---|---|---|---|---|
| 1 | విద్యార్థుల సంఖ్యకు సరిపడిన తరగతి గదులు ఉన్నవి | | | | | |
| 2 | ల్యాబ్, లైబ్రరీ కొరకు ప్రత్యేకమైన రూమ్స్ కలవు | | | | | |
| 3 | నాడు నేడు కార్యక్రమం లో భాగంగా అదనపు తరగతి గదులు నిర్మించబడ్డాయి | | | | | |
| 4 | విద్యార్థుల సంఖ్యకు సరిపడిన టాయిలెట్స్ ఉన్నవి | | | | | |
| 5 | నాడు నేడు కార్యక్రమం వలన అడ్మిషన్స్ పెరిగాయి | | | | | |
| 6 | విద్యార్థులందరికీ అవసరమైన ఫర్నిచర్ అందుబాటులో ఉంది | | | | | |
| 7 | తాగునీటి వసతులు మెరుగుపడ్డాయి | | | | | |
| 8 | సైన్సు,మాథ్స్ లాబ్స్ లో అవసరమైన కెమికల్స్ మరియు పరికరాలు అందుబాటులో ఉన్నవి | | | | | |
| 9 | లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉన్నవి | | | | | |
| 10 | Play ground, ఆట వస్తువులు అందరికి అందుబాటులో వున్నాయి | | | | | |
| 11 | విద్యాహక్కు చట్టంలో ప్రతిపాదించిన ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయుల నియామకాలు జరిగాయి | | | | | |
| 12 | సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉంది | | | | | |
| 13 | పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాల పెరుగుదల జరగడం లేదు | | | | | |
| 14 | ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థుల సంఖ్య పెరిగినది | | | | | |
| 15 | బాలబాలికల సంఖ్యలో వ్యత్యాసాలు ఉన్నవి | | | | | |
| 16 | అమ్మఒడి కార్యక్రమం అమలు చేయడం వల్ల పాటశాలలో ప్రవేశాలు పెరిగాయి | | | | | |
| 17 | ప్రైవేటు పాటశాలలకు వెళుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గింది | | | | | |
| 18 | J V K కిట్స్ పంపిణి వలన తల్లితండ్రులపై ఆర్థిక భారం తగ్గింది | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 19 | ప్రభుత్వం అమలు చేస్తున్న టాయిలెట్స్ maintainence, సానిటరీ నాప్కిన్స్ పంపిణి మొ" వాటి వలన బాలికల ఎన్రోల్మెంట్ పెరిగింది | | | | | |
| 20 | సెకండరీ స్థాయిలో బాలికల drop outs పెరిగాయి | | | | | |
| 21 | ఎన్రోల్మెంట్ పెరగడం వలన విద్యార్థుల హాజరు శాతం తగ్గింది | | | | | |
| 22 | కిషోర బాలికల హాజరు శాతం గతంలో కంటే పెరిగింది | | | | | |
| 23 | విద్యార్థుల హాజరు 90 శాతం కంటే ఎక్కువ ఉంది | | | | | |
| 24 | మధ్యాహ్న భోజనం తీసుకుంటున్న విద్యార్థుల సంఖ్య పెరిగింది | | | | | |
| 25 | మెనూ లో మార్పులవలన విద్యార్థులకు అన్ని పోషకాలు అందుతున్నాయి | | | | | |
| 26 | టాబ్స్ మరియు IFP ల వినియోగం కారణం గా విద్యార్థులు పాటశాల కు రావడానికి ఆసక్తి కనబరుస్తున్నారు | | | | | |
| 27 | తరగతి గది లో విద్యార్థుల అనుతిత ప్రవర్తన వలన బోధనాభ్యసన ప్రక్రియ సజావుగా జరగటం లేదు/ఆటంకం కలుగుతుంది | | | | | |
| 28 | వెనుకబడిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపే అవకాశం లేదు | | | | | |
| 29 | ట్యాబుల ఉపయోగం ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించింది | | | | | |
| 30 | టాబులనుపయోగించి విద్యార్థులు ఇంటివద్ద కుడా పాటాలు నేర్చుకుంటున్నారు | | | | | |
| 31 | విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనోపకరణాలు, ప్రయోగ పరికరాలు అందుబాటులో లేవు | | | | | |
| 32 | కంటిన్యుయస్ అసెస్మెంట్ చేయడంలో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు | | | | | |
| 33 | పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం క్లిష్టం గా మారింది | | | | | |
| 34 | తరగతి లో activities చేయించే అవకాశం లేదు | | | | | |
| 35 | విద్యార్థుల సహజ సామర్థ్యాలను గుర్తించడం, వారిని ప్రోత్సహించడం వీలుకావటంలేదు | | | | | |
| 36 | ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధ చూపలేకపోతున్నాము | | | | | |
| 37 | విద్యార్థులు అందరూ uniform ధరిస్తారు | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 38 | పాటశాల కు హాజరవడం లో సమయపాలన పాటిస్తారు | | | | | |
| 39 | ఉపాధ్యాయుల పట్ల వినయవిధేయతలు కలిగి వుంటారు | | | | | |
| 40 | తల్లితండ్రులకు తెలియకుండా పాటశాలకు గైర్హాజరు అవుతారు | | | | | |
| 41 | ప్రార్ధన సమయంలోను, విరామ సమయంలోను క్రమ శిక్షణతో వుంటారు | | | | | |
| 42 | ట్యాబులను సక్రమంగా వినియోగించటం లేదు | | | | | |
| 43 | విద్యార్ధుల వేషధారణ, భాషలో విపరీతదోరణులు కనిపిస్తున్నాయి | | | | | |
| 44 | తరగతిలో విద్యార్ధుల సంఖ్య అధికంగా వుండడం వలన అందరు విద్యార్ధులను గమనించడం, వారి ప్రవర్తనను పరిశీలించడం ఉపాధ్యాయులకు సాధ్యం కావడంలేదు | | | | | |
| 45 | క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం ఉపాధ్యాయులకు లేదు | | | | | |
| 46 | పరీక్షలలో మాల్ ప్రాక్టీసు జరగడానికి అవకాశం ఎక్కువ | | | | | |
| 47 | Bullying, Eve teasing, Language abuse లాంటివి ఎక్కువయ్యాయి | | | | | |
| 48 | అధిక ఎన్రోల్మెంట్ కారణంగా పాటశాల రికార్డుల నిర్వహణ భారంగా మారింది | | | | | |
| 49 | విద్యార్ధుల ప్రగతి నమోదు, ఆన్లైన్ లో అప్ లోడ్ చేయదానికి ఎక్కువ సమయం పడుతుంది | | | | | |
| 50 | TLM గ్రాంట్, పరీక్షలనిర్వహణకు అవసరమైన గ్రాంట్ సకాలంలో విడుదల కావటంలేదు | | | | | |
| 51 | హోంవర్క్ ఇవ్వడం, కరెక్ట్ చేయడం, నోట్స్ కరెక్షన్ వంటివి ఉపాధ్యాయులు సకాలంలో పూర్తి చేయలేరు | | | | | |
| 52 | పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి, వారి పిల్లల గురించి చర్చించే అవకాశాలు తక్కువ | | | | | |
| 53 | పేరెంట్స్ కమిటీ సభ్యులు వారి బాధ్యతలను పూర్తిగా నిర్వర్తిస్తున్నారు. పాటశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నారు | | | | | |
| 54 | విద్యార్ధుల ఎన్రోల్మెంట్ పెరగడం వలన infrastructure facilities పెరుగుతాయి. వాటికి అవసరమైన నిధులు సమకూరుతాయి | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 55 | Peer learning, collaborative learning జరగడానికి అవకాశాలు ఎక్కువగా వుంటాయి | | | | | |

**Any information you would like add:**


ANDHRA PRADESH
SCHOOL
INNOVATION PROGRAM
1st Prize








మా బడికి రండి మీ భవిష్యత్తును మార్చుకోండి!
నాడు-నేడు
YOUTH ECO CLUB


STU
CALENDAR
2024


G.V.M.C.H SCHOOL MADHURANAGAR VISAKHAPATNAM-16
Estd: 1996